సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
మంగళవారం 08 ఏప్రిల్ 2025 : పేజీలు 8

అధికారులతో దేవాదాయ శాఖామంత్రి ఆనం, జిల్లా ఇంచార్జి మంత్రి సవిత సమీక్ష

అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశాం : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

150 సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

11న అంగరంగ వైభవంగా.. కోదండరాముడి



# కళ్యాణోత్సవ ఏర్పాట్లు

కడప ప్రతినిధి - మేజర్ న్యూస్

అత్యంత ప్రాచీన విశిష్టత ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న శ్రీ సీతారాముల కళ్యానోత్సవాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు.. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి ఎస్.సవిత సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో... జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, టిటిడి విజిలెన్స్ ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, జేసీ అదితి సింగ్,



ఆరోగ్యశ్రీ కి తాత్కాలిక..

# బ్రేక్



వైద్య సేవలు నిలిపివేసినట్లు ఆసుపత్రుల ప్రకటన

ఆరోగ్యశ్రీ కౌంటర్లు మూసివేత.. ఫ్లెక్సీలు ఏర్పాటు

డబ్బులు ఉంటేనే వైద్యం..

జిల్లా నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.70 కోట్ల బకాయిలు

బకాయిలు చెల్లిస్తేనే వైద్య సేవలు : ఆశా

కడప బ్యూరో - మేజర్ న్యూస్

ఎన్టీఆర్ వైద్యసేవ పథకం (ఆరోగ్యశ్రీ)కు జబ్బు చేసింది. ఆరోగ్యశ్రీ సేవలకు తాత్కాలిక బ్రేక్ పడింది. ప్రభుత్వం బకాయిలను సకాలంలో చెల్లించలేదని ప్రైవేట్ ఆస్పత్రులు సోమవారం నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేశాయి. డబ్బులు చెల్లిస్తేనే వైద్యం చేస్తామని ఆసుపత్రుల యాజమాన్యం తేల్చి చెపుతున్నాయి. జిల్లాలోని ఆరోగ్యశ్రీ సర్క్యూట్ పరిధిలోని 36 ప్రైవేట్ ఆస్పత్రులలో ఈ మేరకు సేవలు నిలిపివేశారు. ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేసి ఆరోగ్యశ్రీ కౌంటర్లను మూసివేశారు. జిల్లాలోని నెట్ వర్క్ ఆసుపత్రులకు దాదాపు రూ. 70 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. బకాయిలు చెల్లిస్తేనే వైద్య సేవలు ప్రారంభిస్తామని ఏపీ సూపర్ స్పెషాలిటీ అసుపత్రుల అసోసియేషన్(ఆశా) స్పష్టం చేస్తోంది. (వార్త 2లో..)

రాచమల్లు అధికారంలో ఉన్నప్పుడు

# వ్యవస్థలను చేతిలో వుంచుకోలేదా.!



(వార్త 2లో..)

మహానాడుకు..

# కసరత్తు షురూ




కడపలో పర్యటించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా

మూడు స్థలాల పరిశీలన.. చివరి నిర్ణయం అధినేత చంద్రబాబుదే

ట్రాన్స్‌ఫోర్ట్, పార్కింగ్, బహిరంగ సభకు అనువైనప్రాంతంపై ఫోకస్

కడప బ్యూరో - మేజర్ న్యూస్

తెలుగుదేశం పార్టీ మే నెల 27 నుంచి మూడు రోజుల పాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు ఈసారి కడప వేదిక కానుంది. దీనికి సంబంధించి కసరత్తు మొదలైంది. అందులో భాగంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సీనియర్ మంత్రులతో కలసి సోమవారం కడపలో పర్యటించారు. మహానాడు ఏర్పాటుకు అనువైన ప్రాంగణాలను పరిశీలించారు. టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడి (వాసు) నాయకత్వంలో జిల్లా ఇంఛార్జి మంత్రి సవితమ్మ, 2లో



అహ్మద్‌కు14 రోజులు

# రిమాండ్



కడప క్రైమ్- మేజర్‌న్యూస్:

మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి అంజాద్ బాష తమ్ముడు ఎస్.బి అహ్మద్ బాషను కడప తాలూకా పోలీసులు సోమవారం కడప సెకండ్ ఏడిఎం కోర్టులో హాజరు పరిచారు. ఆయనకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను కడప కేంద్ర కారాగారానికి తరలించారు. కాగా, అహ్మద్ భాష వివిధ కేసుల్లో నిందితుడిగా ఉంటూ ఆదివారం కువైట్ కు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆయనను మిగతా 2పేజీలో

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 08 ఏప్రిల్ 2025

# కళ్యాణోత్సవ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

డీఆర్వో విశ్వేశ్వర నాయుడులతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమ న్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీ న సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సం బంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా కైంకర్యాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నాయన్నారు. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీటీడీ, పోలీస్ అధికారులు సం యుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...**

ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్కుల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేశామన్నారు.

## భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

### రైతు సేవా కేంద్ర సిబ్బంది సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎ. నాగేశ్వర రావు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల, ముద్దనూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల వ్యవసాయ అధికారులు అలగే రైతు సేవా కేంద్రాల సిబ్బంది తోటి జిల్లా వ్యవసాయ అధికారి ఎ.నాగేశ్వరరావు పులివెందుల ఎంపీడీవో సభా భవనములో సమీక్ష సమావేసాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ గారు మాట్లాడుతు భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం జరుగుతుంది . కాబట్టి ప్రతి ఒక్క రైతు సేవా కేంద్ర సిబ్బంది తప్పకుండా భూమి ఉన్నా ప్రతి రైతును పూర్తి చేయాలని అలాగే అందరూ కూడా రైతులకు అందుబాటులో ఉంటూ రైతులకు కావలసిన నాణ్యమైన ఎరువులను, విత్తనాలను అందిస్తూ రైతుకు సేవ చేసే దానిలో ఎల్లప్పుడూ ముందు ఉండాలని తెలియచేశారు. అంతకు ముందు మండలాల వారిగా వ్యవసాయ శాఖలో అమలవుతున్న ప్రభుత్వ కార్యక్రమలను సమీక్షించారు. అలాగే రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీతో అందించటం జరుగుతుంది కాబట్టి కావలసిన రైతులకు తెలియచేస్తూ ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి అలాగే ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడుకు మొదలైన కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్, జోనల్ ఇంఛార్జి రవి చంద్ర, పార్టీ సీనియర్ నాయకులు కాల్వశ్రీనివాసులుతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, నంద్యాల వరదరాజులరెడ్డి, ఆర్ మాధవిరెడ్డితోపాటు ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నగర శివార్లలోని రాజంపేట బైపాస్ రోడ్డు సమీపంలోని ఎన్‌జీవో ప్లాట్లను, చింతకొమ్మదిన్నె పరిధిలోని బైపాస్‌లోని జయరాజ్‌గార్డెన్ సమీపంలో స్థలాన్ని, అదేవిధంగా కడప ఎయిర్‌పోర్టు సమీపంలోని శాటిలైట్ టౌన్‌షిప్ ఎదురు స్థలాన్ని పరిశీలించారు. మహానాడుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి తెలుగు దేశం నాయకులు, శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రాంగాణాలను చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. స్థలానికి సంబంధించిన మ్యాప్ పరిశీలించారు. రవాణా సౌకర్యం, పార్కింగ్, బహిరంగ సభ వంటి వాటిని పరిగణలోకి తీసుకుని స్థలాన్ని ఎంపిక చేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మీడియాతో మాట్లాడుతూ.. దివంగత మహానేత నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడును ఈ ఏడాది కడపలో నిర్వహించాలని భావిస్తున్నామన్నారు. 43ఏళ్ళ చరిత్రలో ఎన్నడూ కడపలో నిర్వహించలేదని, తొలిసారి ఇక్కడ నిర్వహించాలని అధినేత, సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని తెలిపారు. ఇక్కడి ప్రజలు తెలుగుదేశం పట్ల చూపుతున్న ఆదరణతో గత ఎన్నికల్లో మంచి ఫలితాలు ఇచ్చారని చెప్పారు. ప్రస్తుతం మూడు ప్రాంగణాలను పరిశీలించామని, వాటి వివరాలను అధినేతకు చూపుతామని, టెక్నికల్ టీమ్ కూడా ఒకసారి పరిశీలించిన తరువాత వేదికను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు.

తెలుగుదశం పార్టీ ఎంతో క్రమ శిక్షణ గత నాయకత్వం ఉన్న పార్టీ మహానాడును జిల్లా నాయకులు అందరూ ఏకతాటిపై కలిసికట్టుగా పని చేసి విజయవంతం చేస్తారని పల్లా స్పష్టం చేశారు. అంతకుముందు టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..43 సంవత్సరాల తెలుగుదేశం చరిత్రలో మొదటి సారి మహానాడును కడపలో నిర్వహించేందుకు అధినేత చం ద్రబాబు నిర్ణయించారని తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. తుది వేదిక ఖరారు కాగానే పనులు ప్రారంభిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సి భూపేష్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, బి.హరిప్రసాద్, ఎస్.గోవర్ధన్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీకి తాత్కాలిక బ్రేక్!

**కడప బ్యూరో – మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ వైద్యసేవ పథకం (ఆరోగ్యశ్రీ)లో అనారోగ్య పరిస్థితులు నెలకొంటున్నాయి. మూడేళ్లగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ నిధుల మంజూరులో తీవ్ర జాప్యం చేస్తోంది. ఇదిగో వచ్చే నెలలో పూర్తిస్థాయిలో బకాయిలు మంజూరు చేస్తామంటూ చెబుతూనే ఉంది. గత వైసీపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద రాష్ట్రంలోని నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.2200 కోట్ల బకాయిలు పెట్టింది. కూటమి ప్రభుత్వం కూడా దాన్ని మరో రూ.1300 కోట్లకు పెంచి రూ.3,500 కోట్లకు చేర్చింది. ఇక జిల్లాలో పరిస్థితికి వస్తే రూ.70 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి. అయితే కేవలం 8 శాతం నిధులు మాత్రమే విడుదల చేస్తుండటంతో నెట్ వర్క్ ఆసుపత్రులలోని వైద్యులు, ఉద్యోగులకు కూడా వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 36 నెట్ వర్క్ ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయి. వీటికి పెద్ద ఎత్తున బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే జీజీహెచ్ కు కూడా బకాయిలు చెల్లించాల్సి ఉంది. మొత్తంగా జిల్లాలోని నెట్ వర్క్ ఆసుపత్రులకు రూ.70 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉంది. గత వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ బకాయిలు పేరుకుపోతున్నాయంటూ నెట్ వర్క్ ఆసుపత్రి నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 7వ తేదీలోపు బకాయిలు చెల్లించాలని, లేదంటే ఆరోగ్యశ్రీ సేవలు ఆపేస్తామంటూ ఏపీ సూపర్ స్పెషాలిటీ అసుపత్రుల అసోసియే షన్(ఆశా) హెచ్చరిస్తూ వచ్చింది. కానీ ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన రాకపోవడంతో సోమవారం నుంచి వైద్య సేవలు నిలిపివేశాయి. కాగా, ఎన్టీఆర్ వైద్య సేవల నుంచి వచ్చే ఆదాయంతోనే ఎక్కువగా నెట్ వర్క్ అనుపత్రులు ఆధారపడుతున్నాయి. ఒక్కో ఆసుపత్రిలో 20 మందికి పైగా వైద్య నిపుణులతో పాటు 200 మందిగా పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. ఒకవైపు కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తూనే, మరోవైపు ఎన్టీఆర్ వైద్యసేవ పథకం(ఆరోగ్యశ్రీ)పై నిర్లక్ష్యం చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 25 లక్షల వరకూ ఉచితవైద్యం అందించే కార్యక్రమానికి గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా లభించనుంది. అంతేకాదు ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు రవాణా ఛార్జీల కింద రూ. 300 కూడా చెల్లిస్తున్నారు. క్యూఆర్ కోడ్ కార్డులో లబ్ధిదారుని ఫొటో, ఆరోగ్య వివరాలు ఉంటాయి. గతంలో 1,059 ప్రొసీజర్లకు మాత్రమే ఆరోగ్యశ్రీ పరిధి పరిమితమై ఉండేది. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సంవత్సరంలోనే 2,300 ప్రొసీజర్లకు అవకాశం కల్పించారు.. ప్రస్తుతం ఆ సంఖ్యను 3,257 ప్రొసీజర్లకు పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలో 7.76 లక్షల కుటుంబాల ఆరోగ్యశ్రీ కార్డుదారులకు లబ్ధి చేకూరుతొంది. అయితే ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు బకాయిలు చెల్లించక పోవటంతో వైద్యులు, సిబ్బందికి నెలవారి వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని నిర్వాహకులు వాపోతున్నారు.

**బకాయిలు చెల్లించకుంటే కష్టమే..**

తమకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకుంటే కష్టమే. కూటమి ప్రభు త్వం నెట్ వర్క్ అనుపత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించటం లేదు. ఏదో కొద్ది మొత్తంలో మొక్కుబడిగా ఇస్తున్నారేకాని హర్తిస్థాయిలో చెల్లింపులు లేవు. ఒక్క కడప జిల్లాలోనే రూ.70-80 కోట్టకుపైగా బకాయిలు ఉన్నాయి. ఇలా అయితే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఎలా ఇవ్వాలి. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 7నుంచి సమ్మె మొదలు పెట్టాము. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి. **– డాక్టర్ సుధీర్, కడప**

# రాచమల్లు అధికారంలో వున్న సమయంలో వ్యవస్థలను చేతిలో వుంచుకోలేదా

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** రాచమల్లు అధికారంలో వున్న సమయంలో వ్యవస్థలను చేతిలో వుంచుకోలేదా అని కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని కొనిరెడ్డి ఆయిల్ మిల్లు నందు ఆయన విలేఖరుల సమా వేశంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్ని వ్యవస్థ లను అదుపులో వుంచుకొన్న వియయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ పోలీసులు వారి అనూనయు లను అదుపులోకి తీసుకుంటే ఎక్సైజ్ పోలీసులను, సిఐని దూషించ డం, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్‌ను ప్రొద్దుటూరుకు రాకుండా చేయడం, నందం సుబ్బయ్య హత్య, దుఇవ్వన్నీ గుర్తుకు లేవా అన్నారు. గోపవ రం ఉప సర్పంచి ఎన్నికలో టిడిపి వారు దాడులు చేశారంటున్నారని, గతంలో వారి పాలనలో కొత్తపల్లి పంచాయతీ వార్డ్ మెంబర్ ఎన్నిక విషయంలో పోలీసులను వాడిన విధానం, పందేలు జరిపించడం, వార్డు మెంబర్ల కొనుగోలు గుర్తు లేవా అన్నారు. ప్రజలు అన్నీ గమని స్తున్నారని, కావున ఇకనైనా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మీద బురద జల్లడం మాని ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, మునీర్, మాజీ జడ్పీ టీసీ జేష్టాది భాస్కర్, నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, పొట్టు లక్ష్మి రెడ్డి, పగిడేల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# అహ్మద్‌కు 14 రోజులు రిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

ముంబాయి ఎయిర్ పోర్ట్ లో కడప పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. ముంబాయి నుండి అహ్మద్ బాషను కడపకు తీసుకు వచ్చారు. కడప నగర శివారుల్లోని పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలో విచారించారు. విచారణ అనంతరం ఆయనను కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కడప రిమ్స్ సీఐ సీతారాం రెడ్డి, కడప తాలూకా ఎస్సై నాగ తులసి ప్రసాద్ (రిమ్స్)లో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం పోలీసులు కడప రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎదుట హాజరు పరచగా సీఆర్పీపీ 326 కింద న్యాయమూర్తి ఏప్రిల్ 21 వరకు 14 రోజుల రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు అహ్మద్ భాషను కడప సెంట్రల్ జైలుకు తరలించారు.

## సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ నూతన సూపరింటెండెంట్ డాక్టర్ కె.పి. రవీంద్ర నియామకం


### పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాము





**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** పట్టణంలోని 100 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సీఎస్ఐ కాంబెల్ హాస్పిటల్ నూతన మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ కేపీ రవీంద్ర సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. వివరాల్లోకి వెళితేరాయలసీమ డయాసిస్ బిషప్ రెవ. ఐజక్ వరప్రసాద్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు పట్టణంలోని క్యాంబెల్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ గా డాక్టర్ కె పి రవీంద్రను రాయలసీమ డయాసిస్ వైస్ ప్రెసిడెంట్ రెవ. సాల్మన్ బాబు నియామకం చేశారు. ఈ సందర్భంగా స్థానిక క్యాంబెల్ హాస్పిటల్ నందు పలువురు బిషప్ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి సూపర్డెంట్‌గా రవీంద్ర నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి సూపర్డెంట్ కేపీ రవీంద్రను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కే పి రవీంద్రను పలువురు పెద్దలు ప్రముఖులు రాజకీయ నాయకులు కలిసి అభినందించారు.

## పద్మశాలి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్థానిక శివాలయంలోని నందిని కాంప్లెక్స్ వద్ద పద్మశాలి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పద్మశాలీ అభ్యుదయ సంఘం వారు ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసి, ప్రజల దాహార్తి తీర్చుడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీయ అభ్యుదయ సంఘం నాయకులు అగ్గారపు శ్రీనివాసులు, జింకా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



**పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని శ్రీ మద్దిమాన్ గురప్ప స్వామి దేవస్థానం హుండి డబ్బులను సోమవారం కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కించారని ఆలయ ఈవో నరసయ్య తెలిపారు.5 నెలలకు గాను 9,07,988/బి రూపాయలు వచ్చినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో పొద్దుటూరు డివిజన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ నరసయ్య, అర్చకులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. లెక్కించిన డబ్బులను బ్యాంకులో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, సుబ్బరాయుడు, గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాణి తిరుమల దేవి కాలేజ్ డిగ్రీ కాలేజీలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు రోడ్డులోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎండాకాలంలో దాహార్తిని తీర్చే దానికోసమే మంచినీటితోపాటు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా దాదాపుగా వెయ్యి మంది ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అందజేయడం జరిగినది ఇటువంటి సేవా కార్యక్రమాల్లో మన రాణి తిరుమల దేవి కళాశాల ముందుంటుందని కళాశాల ప్రిన్సిపల్ టీచర్ శేఖర్ రెడ్డి తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తరునేంద్ర శేఖర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు ప్రోగ్రాం ఆఫీసర్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు అధ్యాపక అధ్యాపక బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## డివైడర్ ఢీకొని అశ్వం మృతి



**కడప, మేజర్‌న్యూస్:** నగరంలోని రాజీవ్ మార్గ్ పై అశ్వం ప్రమాదవశాత్తు డివైడర్ను ఢీకొని సోమవారం మృతి చెందింది. రూ, 2 లక్షలు పెట్టి కొనుగోలు చేశామని, దీనిపైనే మా కుటుంబం ఆధారపడి జీవిస్తున్నామని, జీవనాధారమైన అశ్వం మృతి చెందడం తో రెండు లక్షలు నష్టపోయామని, యజమాని కన్నీరు, మున్నీరుగా విలపించడం పలువురిని కలిచి వేసింది.

## యువత స్వయంకృషితో ఎదగడం సంతోషకరం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** యువత స్వయంకృషితో ఎదగడం సంతోషకరమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్. ఎస్. మాల్ దగ్గర సరస్వతీ విద్యా మందిరం రోడ్డు వైఎంఆర్ కాలనీ నందు కట్టమీది మోహన్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు టీ వనం కేఫ్ ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఇలా ఆలోచించి అభివృద్ధి చెందాలనుకోవడం ప్రశంసనీయమని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ బద్వేలి శ్రీనివాసుల రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, చింతకుంట కుతుబుద్దీన్, బేపారి గౌస్ బాషా చీమల రాజశేఖర్ రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆంజనేయ స్వామి తిరుణాల



**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మహానంది పల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి తిరుణాల మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది తిరుణాల మహోత్సవంలో కోలాటాలు భజనలు చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలందరికీ ఉల్లాసాన్ని నింపాయి. అదేవిధంగా వృషభ రాజు లకు బండ పందెం పోటీలను నిర్వహించారు గెలుపొందిన వాటికి బహుమతులు ఇవ్వడం జరిగింది. వచ్చినటువంటి భక్తాజులందరికీ భోజన సౌకర్యం కల్పించారు. ఏటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

## మంత్రిని కలిసిన ఆర్టీసీ ఉన్నతాధికారులు




**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కడప పర్యటన సందర్భంగా సోమవారం ఆర్టీసీ గెస్ట్ హౌస్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులు మంత్రికి పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం మంత్రి ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న ఆర్టీసీ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆర్టీసీ అభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు.

## కల్వారి టెంపుల్ వ్యవస్థాపకుడు సతీష్ కుమార్ జిల్లా పర్యటన




**ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఏప్రిల్ 8వ తారీఖు సాయంత్రం 6:00కి నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని కృష్ణ కళ్యాణ మండపంలో జరగబోయే ప్రత్యేక ప్రార్థన సదస్సు, మొదటి వార్షికోత్సవ మహోత్సవమునకు దైవజనులు డాక్టర్ పి.సతీష్ కుమార్ గారు రాబోతున్నారు ఆరోజు చక్కటి కోరియోగ్రఫీ, వర్షిప్,అద్భుతమైన మెసేజ్ మరియు వ్యక్తిగతంగా ప్రతిఒక్కరికొరకు దైవజనులు ప్రార్థన చేయబోతున్నారు. ప్రార్థన సదస్సు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు మంత్రికి సత్కారం



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కడప నగరంలో మే నెలలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడుసభ స్థల పరిశీలన కోసం వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానిసత్య ప్రసాద్ రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులుపల్లాశ్రీనివాస్ యాదవ్ ను టిడిపి పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా శాలువాతో సత్కరించి పూల బొకెనుఅందించారు మహానాడు సభను విజయవంతం చేసేందుకు కమలాపురం శాసనసభ్యులు పుత్తాకృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో కృషి చేస్తామన్నారు కడప నగరంలో తెలుగుదేశం పార్టీ మహానాడు జరపటం సంతోషంగా ఉందన్నారు రాష్ట్ర మంత్రి, టిడిపి అధ్యక్షులను కలిసిన వారిలో రెడ్డి కరీం కమలాపురం నగర పంచాయతి కౌన్సిలర్ అజంతుల్లా,మాలేపాటి మల్లికార్జున శెట్టి ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



కడప పర్యటనకు వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మంత్రులు అణగారి సత్య ప్రసాద్, జిలా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మలను సన్మానించిన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే మాధవిరెడ్డి, బీద రవిచంద్ర

# ధర్మల్ విద్యుత్ కేంద్ర ఉద్యోగుల ఇళ్లల్లో దొంగతనం



**యర్రగుంట్ల క్రైమ్, మేజర్‌న్యూస్ :** మండలం కలమల్ల పోలీసు స్టేషన్ పరిధిలోని ధర్మల్ విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగుల ఇళ్లల్లో దొంగతనం జరిగింది అని కలమల్ల ఎస్ ఐ తిమోతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తులు చెడు వ్యసనాలకు బానిసలై రాష్ట్రంలో ఉన్న పెద్ద పెద్ద కర్మాగారాలు, పెద్ద పెద్ద అపార్ట్ మెంట్ లలో దొంగతనం చేయాలని ఒక గ్యాంగ్ గా ఏర్పడి ఆ క్రమంలోనే రాయలసీమ ధర్మల్ విద్యుత్ కేంద్రంలో పని చేస్తున్న ఉద్యోగుల ఇళ్ళను టార్గెట్ చేశారు, ధర్మల్ విద్యుత్ కేంద్రంలో తాళాలు వేయబడి ఉన్న ఆరు ఇళ్ళలో దొంగతనాలు చేసి సుమారు రెండు లక్షల నలబై నేల రూపాయల విలువైన బంగారు మరియు వెండి వస్తువులను దొంగిలించుకోవడం జరిగింది, అలాగే ఈ కేసు దర్యాప్తు చేస్తున్న సమయంలో మళ్ళీ దొంగతనాలకు చేయిటకు వచ్చిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని నలుగురు ముద్దాయిలలో ఒకరిని అరెస్టు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు, మిగిలిన ముగ్గురుని అరెస్టు చేయాలని ఆయన అన్నారు. ఈ కేసులో ఆధారాలు సేకరించి మరియు నేరస్తుల ఆచూకీ కనిపెట్టడంలో తమ నైపుణ్యాన్ని చూపిన కలమల్ల ఎస్.ఐ తిమోతి, పోలీసు సిబ్బందిని కొండాపురం సిఐ. డిఎస్పీ, ఎస్పీ అభినందించారు.

# సబర్మతి ఆశ్రమ సందర్శన మరపురాని అనుభూతి


**డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మాగాంధీ నివసించిన సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించడం జీవితంలో ఒక మరపురాని అనుభూతి అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. ఏఐసీసీ సమా వేశంలో పాల్గొనేందుకు సోమవారం తులసి రెడ్డి గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ కు వెళ్లారు.మంగళవారం సిడబ్ల్యూసి సమావేశం,బుధవారం ఏఐసీసీ సమావేశం జరుగుతుంది. జాతిపిత మహాత్ముడు, ఉక్కుమనిషి సర్దార్ పటేల్ పుట్టిన గడ్డ లో అడుగు పెట్టడం ఆనందంగా ఉందని తులసి రెడ్డి అన్నారు. సబర్మతి ఆశ్రమం అనేక చారిత్రిక సంఘటనలకు ఆధారం. ఉప్పు సత్యాగ్రహ పాద యాత్ర ఇక్కడ నుండే ప్రారంభమయింది. అనేక మంది దేశ,విదేశ ప్రముఖులు గాంధీజీని యిక్కడే కలిసే వారని తులసి రెడ్డి అన్నారు. 30 సంవత్సరాలుగా గుజరాత్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో లేనప్పటికీ అక్కడి కాంగ్రెస్ శ్రేణుల అంకిత భావం ఆశ్చర్యం కలిగించింది అని తులసి రెడ్డి అన్నారు. మళ్ళీ గుజరాత్ రాష్ట్రం నుండే కాం గ్రెస్ పార్టీకి పునర్ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ నుండి ఏఐసీసీ సభ్యులు గుండ్ల కుంట శ్రీ రాములు,శ్రీరామ మూర్తి, పద్మశ్రీ,రాకేష్ రెడ్డి,రమేష్, కోలను కొండ శివాజీ అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. గుజరాత్ ప్రదేశ్ కమిటీ తులసి రెడ్డికి,మిగతా ఏఐసీసీ సభ్యులకు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు.


# పుత్తా ఎస్టేట్‌లో టీడీపీ నేతల భేటీ

**టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా, మంత్రి అనగానిని సన్మానించిన పుత్తా నరసింహా రెడ్డి**



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

మహానాడు వేదిక ప్రాంగణాలను పరిశీలించేందుకు కడప లో పర్యటించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సోమవారం పట్టణ శివారులోని పుత్తా ఎస్టేట్ లో టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం టీడీపీ ఇంచార్జ్ పుత్తా నరసింహా రెడ్డిలు టీడీపీ నేతలకు స్వాగతం పలికారు. మొదట నగర శివారులోని మూడు ప్రాంతాలను మహానాడు నిర్వహణ కోసం పరిశీలించారు. అనంతరం పుత్తా ఎస్టేట్ కు చేరుకుని వాటిపై సమీక్షించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తోపాటు రెవెన్యూ, స్టాంప్ రిజిస్టర్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, టీడీపీ జోనల్ ఇంచార్జ్ బీద రవిచంద్ర, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి, జమ్మలమడుగు టీడీపీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి తదితర నేతలు ఈ సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ ను, మంత్రి అనగాని సత్య ప్రసాద్, బీద రవిచంద్రను పుత్తా నరసింహా రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# విజిబుల్ పోలీసింగ్‌తో.. ప్రజల భద్రతకు భరోసా



**కడప క్రైమ్ - మేజర్‌న్యూస్:** విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# ఐదేళ్ల లోపు చిన్నారులకు ఉచితంగా ఆధార్ నమోదు




**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప, అన్నమయ్య జిల్లాల సిఎస్సి డిఎం సిగ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు అట్లూరు మండలంలో ఐదేళ్ల లోపు వయస్సు ఉన్నటువంటి చిన్నారులకు ఉచితంగా ఆధార్ నమోదు క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని సిఎస్సి విఎల్ఇ అట్లూరు తిరుపాలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలలో ఉచితంగా ఆధార్ నమోదు క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అర్హులైన వారు ఈ ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు వచ్చే మే నెలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను విడుదల చేస్తుందని ప్రకటించిన నేపథ్యంలో ఐదేళ్ల లోపు చిన్నపిల్లలకు ఆధార్ కార్డు ఉంటే పిల్లలను కూడా రేషన్ కార్డు లోకి ఎంట్రీ చేసుకునే దానికి అవకాశం ఉంటుందని మండలంలో పది రోజులపాటు ఉచితంగా ఆధార్ నమోదు క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు ఇప్పటికే అట్లూరు మండలంలో 483 ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డులు లేక అంగన్వాడి బడులకు దూరంగా ఉంటున్నారని సంబంధిత అధికారులు అంగన్వాడీ టీచర్లకు సమాచారం ఇచ్చి ఈ క్యాంపులకు అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు చెప్పి మొబిలైజ్ చేసి క్యాంపులో పాల్గొనేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు ఆధార్ నమోదుకు వచ్చేటప్పుడు తల్లిదండ్రుల ఆధార్ కార్డుకి మొబైల్ నెంబర్ లింక్ అయి ఉండాలి మొబైల్ ను వెంటతీసుకురావాలన్నారు ముఖ్యంగా బర్త్ సర్టిఫికెట్ నేమ్ తో కలిగి ఉండాలి సందేహాల కోసం 9494184845 మొబైల్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు

# చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాట

**విద్యార్థుల ప్రతిభను వెలికితీయడమే - శ్రీ నారాయణ స్కూల్ లక్ష్యం**
**విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడాలి**
**స్కూల్ ప్రారంభోత్సవంలో - నాగిరెడ్డి. వాసుదేవ రెడ్డి**



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** చిన్నారుల మేధసంపత్తిని వెలికి తీసి వారి బంగారు భవిష్యత్తుకు శ్రీనారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేదికగా మారుతుందని ఆ పాఠశాల డైరెక్టర్ వాసుదేవరెడ్డి. కరస్పాం డెంట్ కుంచం అనంతరెడ్డిలు అన్నారు. సోమవారం కమలాపురం మండలం కొండాయ పల్లె వద్ద శ్రీ నారాయణ స్కూల్ ప్రారంభోత్సవ వేడుక సందర్భంగా ముందుగా మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం అన్ని హంగులతో నిర్మించిన పాఠశాల భవనాలు శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యను అందించడం జరుగుతుందన్నారు. నర్సరీ నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను అందిస్తామన్నారు. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులకు 10 రోజులు లోపు అడ్మిషన్ చేసుకున్న వారికి ఫీజులో10 శాతం రాయితీని అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులకు దగ్గరగా మంచి బోధన అందించేందుకు శ్రీ నారాయణ స్కూల్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పుత్తా సహకారంతో గ్రామీణ ప్రజలకు అందుబాటులో ప్రారంభమైన స్కూల్ శ్రీ నారాయణ. విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడేందుకు మా స్కూల్ లో మంచి బోధన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మండల టిడిపి అధ్యక్షుడు రాఘవరెడ్డి. వల్లూరు మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి. కంకర సుబ్బారెడ్డి. గుజ్జుల నారాయణ.రామ మోహన్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి. కుంచం బాలచంద్రారెడ్డి (బాలు). ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం

## ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి



కడప, మేజర్ న్యూస్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటపతి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరిశీలిస్తే.. కడప పట్టణం మృత్యుంజయకుంటకు నాదెండ్ల సుబ్బన్న వృధ్యాప్య పింఛను పెన్షన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. కడప పట్టణం శని నగర్ కు చెందిన వో. మార్తయ్యా తాను బి.సి. సంక్షేమ శాఖ కార్యాలయంలో స్వీపర్ పనిచేస్తున్నానని చాలా కాలంగా తనకు జీతం రాలేదని ఇప్పించాలని కోరారు. చింతకొమ్మ దిన్నె మండల కేంద్రానికి చెందిన షేక్ రబియా వితంతు పింఛన్ మంజూరు చేయాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, సీపీవో హాజరతయ్య, హౌసింగ్ పిడి రత్నమయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశువుల తాగునీటి తొట్లు నిర్మాణం

## ఉపాధి హామీపథకంనిధులు మంజూరు

రాజుపాళెం,మేజర్ న్యూస్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పశువుల తాగునీటి తొట్లు నిర్మాణం ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో ఏ.వి రమణారెడ్డి మండల ఉపాధి హామీ పథకం ఎపిఓ లక్ష్మీనారాయణ తెలిపారు మండలంలోని రామచంద్రపురం సోమాపురం వెంగళాయపల్లె, వాసుదేవపురం గ్రామాలకు పశువులతాగునీటితొట్లు మంజూరయ్యాయి అన్నారు ఒక్కో నీటి తొట్టి నిర్మాణానికి రూ32 వేలు మంజూరు చేయడం జరిగిందన్నారు ఇప్పటికే సోమాపురంగ్రామంలో పశువుల తాగునీటితొట్టి నిర్మాణం పూర్తయింది అన్నారు ఆ తొట్టికి కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు వేసవికాలంలో మూగజీవాలు తాగునీటి కోసం అలమటించకుండా గ్రామాల్లో తాగునీటి తొట్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గొర్రెలు మేకలు పశువులకు అనుగుణంగా నీటితొట్ల నిర్మాణం ఉందన్నారు




# శివాలయంలో ముగిసిన రామనవమి వేడుకలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ రామనవమి వేడుకలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ అభయ వరద శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారికి త్రయాహ్నిక దీక్షతో వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమాలు మంటపార్చన, దీక్షాహోమములు, శ్రీ అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి స్నపన తిరుమంజనం, సామ్రాజ్య పట్టాభిషేకమహోత్సం, మహా పూర్ణాహుతితో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవారిని దర్శించి తరించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో శాస్త్రోక్తంగా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.



# సిఎంఆర్ఎఫ్ తో కుటుంబానికి ఆసరా

## ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

వేంపల్లె, మేజర్ న్యూస్ : బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా ఉంటుందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక సంఘం వీధిలో నివాసం ఉంటున్న నామా శ్రీనివాసులు ఇంటికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి విచ్చేశారు. అనంతరం నామా శ్రీనువాసులు క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండడంతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన (ఎల్ఓసీ) కు చెందిన రూ 5 లక్షల చెక్కును ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ నిధులతో ఆరోగ్యం బాగు చేసుకోవాలని కోరారు. బాధిత కుటుంబాలకు కొండంత అండగా సిఎం చంద్రబాబు ఉన్నాడని తెలిపారు. ఆరోగ్యం కోసం డబ్బులు ఖర్చు చేసుకున్న బాధితులు కార్పొరేట్ ఆసుపత్రిలో ఇచ్చే బిల్లులను జాగ్రత్తగా తీసుకొని వచ్చి సిఎంఆర్ ఎఫ్ కింద దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు జివి రమణ, డివి సుబ్బారెడ్డి, ఆర్ వి రమేష్, జయచంద్రారెడ్డి, మల్లంగి గోపాల్ రెడ్డి, మల్లంగి భాస్కర్ రెడ్డి, ప్రకాష్, ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ఇడుపులపాయ పోతిరెడ్డి శివ, కావలి భాను కిరణ్ తో పాటు టిడిపి నేతలు పాల్గొన్నారు.



# దైవ కృపతో ఢిల్లీ స్థాయిలో గుర్తింపు

కడప ఎడ్యుకేషన్ (మేజర్ న్యూస్) దైవ కృపతో వైయస్సార్ కడప జిల్లా ఖ్యాతి ఢిల్లీ స్థాయిలో ప్రకాశించాలని ప్రకాష్ నగర్ జీసస్ బ్లెస్సింగ్స్ చర్చి పాస్టర్ ఎన్.విజయ్ కిషోర్ అన్నారు. సోమవారం చర్చి ఆవరణలో ఇటీవల ఇన్ టాక్ జాతీయ స్థాయిగవర్నింగ్ కౌన్సిల్ సభ్యునిగా అధిక మెజారిటీతో గెలుపొందిన ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ కే చిన్నపరెడ్డి అభినందన సభ ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా పాస్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోని ఇంటాక్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు, గౌరవం సాధించడంలో చిన్నపరెడ్డికి దేవుని ఆశీస్సులు మెండుగా ఉన్నాయ న్నారు. ఆయన మరో మెట్టు పైకి ఎదిగి జాతీయ చైర్మన్గా పదవి సాధించాలని దైవాన్ని ప్రార్థిస్తున్నా మని తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎన్. విజయ్ కిషోర్ తో పాటు చర్చి, జేఎసి సభ్యులు, పెద్దలు, క్రీస్తు జనులు, మహిళా విభాగం ప్రతినిధులు చిన్నపరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నపరెడ్డి స్పందిస్తూ జిల్లాలో ఎన్నో పురాతనమైన గొప్ప చర్చిలు ఉన్నాయని, పాత కలెక్టరేట్, శాసనాలు, గండికోట తదిత నిర్మాణాల రక్షణ , అభివృద్ధి కోసం తనకు అవకాశం ఉన్న మేరకు కృషి చేస్తామన్నారు. తల్లి లాంటి తన జిల్లాకు చెప్పుకోదగిన మంచి చేయాలన్నదే తన తపన అని తెలిపారు. ఇందులో స్థానిక పెద్దలు చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయితీలతో పన్నులు చెల్లించండి

## పురపాలక కమిషనర్ రాముడు



-పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పురపాలక సంఘము నందు ఇంటి పన్నులు మరియు ఖాళీ జాగా పన్నులపై 5% రాయితీ తో చెల్లించి మీ డబ్బు ఆదా చేసుకోండి అంటూ పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలియ జేస్తూ ఇందుమూలముగా భవన యజమానుల కు మరియు ఖాళీ స్థల యజమానులకు తెలియజేయడమేమనగా 2025 -26 సంవత్స రమునకు గాను మీరు చెల్లించవలసిన ఇంటి పన్నులు మరియు ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తములో చెల్లించి 5 % రాయితీ పొందుటకు జి.ఓ. నెం. 267 తేదీ 30.04.2025లోపు చెల్లించుటకు ప్రభుత్వం వారు అవకాశం కల్పించి యున్నారు, కావున పట్టణ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియో గించుకొని పన్నులు చెల్లించు వారు పురపాలక సంఘ కార్యాలయ కౌంటర్ నందు గాని వార్డు సచివాలయము నందు గాని, ఆన్లైన్ నందు గాని మరియు పురమిత్ర ఆప్ నందు గాని సకాలములో పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించవలసి నదిగా కోరడమైనది.

# జానపద కళలకు జీవం పోస్తున్న దొడియం చెన్నయ్య

జమ్మలమడుగు మేజర్ న్యూస్: సమాజంలో ఎంతోమంది కళాకారులను చూస్తూ ఉన్నాం. కోలాటం, లంబాడి నృత్యాలు, పిల్లన గ్రోవి,నృత్యాలు కూచిపూడి నృత్యాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో కలవు. అందులో కలలు 64. అందులో చెక్కభజన ఒకటి. రాయల సీమ లోని గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటికే ఎంతో ప్రజాధరణ పొందుతున్న చెక్కభజన కళారూపానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో చెక్కభజన గురువు దొడియం చెన్నయ్య, విశేష కృషి చేస్తున్నారు. ఆయన పాడే పాటలు జానపద పాటలు చెక్కభజన పాటలు మనసులను ఆనందింప చేస్తాయి. చెక్కభజన పాటలకు కలలకు జీవం పోస్తూ కళామ తల్లి ముద్దు బిడ్డగా దొడియం చెన్నయ్య పేరు సాధించాడు. కడప జిల్లాలోని అనేక గ్రామాలలో భజన గురువుగా సేవలందిస్తున్న చెన్నయ్య మైలవరం మండలం దోడియం గ్రామం ఉండే తండ్రి కట్టు బడి పేతురు, తల్లి దానమ్మలకు జన్మించారు. నియోజకవర్గంలోని నాగులకట్ట వీధికి చెందిన భజన శివమోహన్ రెడ్డి మహానందయ్య గురువు దగ్గర శిశ్యరికం పొందారు. అనేక మంది కళాకారులకు చేన్నయ్య శిక్షణ ఇచ్చారు. 30 మంది గురువుల ఎదిగారు. భక్తి గీతాలను, జానపద గేయాలను, నేలవించి చెక్క భజన కులుకు భజన రూపాంతరం చెందడంలో చెన్నయ్య ఆధ్వర్యంలో చెప్పుకోవచ్చు.




రాయలసీమలో ప్రముఖ కలగా చెప్పే చెక్కభజనను శాస్త్రీయ పద్ధతులను జోడించి అడుగులు తీరును విస్తృతపరిచామని దోడియం చెన్నయ్య తెలిపారు. భక్తికి, జనాదరణకు అనుగుణంగా చెక్కభజన కళారూపాన్ని మలుసుకుంటూ పూర్వం చెక్కభజన డోలు, డవ్‌లర్, హార్మోని, సంగీత వాద్యాలుగా ఉండగా, ప్రస్తుతం క్లారినట్, కీబోర్డులను ఉపయోగిస్తున్నారని అయితే ఆహుతులను బట్టి ఏవ వాయిద్యానికి ఉన్న ప్రాధాన్యత వాటికి ఉందని సాంప్రదాయ వాయిద్యాలు గొప్పతనం గురించి అందరికీ తెలిసిందని దోడియం చెన్నయ్య తెలిపారు.

# తక్షణమే రూ 3500 కోట్లు చెల్లించాలి : విజయ జ్యోతి డిమాండ్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ సోమవారం కడప నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడు ఆంధ్రప్రదేశ్లో పేదలకు వైద్యం అందుబాటులో లేని స్థితిలోకి వచ్చిందన్నారు. బకాయిలు చెల్లించకుండా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద సేవలు కొనసాగించలేమని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ స్పష్టం చేసింది. 2025,మార్చి నెల 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ రాసిన లేఖలోను ఏప్రిల్ 7 నుంచి వైద్య సేవలు కొనసాగించలేమని పేర్కొంది. రూ.3500 కోట్లు కట్టలేని స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందంటే సిగ్గుచేటు అని విజయ జ్యోతి అన్నారు . నెల రోజులు టైం ఇచ్చినా కూడా దానిమీద ఎటువంటి చర్య తీసుకోకపోవడం బాధాకరం. ఇప్పటికైనా తక్షణమే రూ.3500 కోట్లు విడుదల చేయాలని, పేదల ఆరోగ్యం కాపాడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. విలేకరుల సమావేశంలో జమ్మలమడుగు అసెంబ్లీ సమన్వయకర్త సింగం శివ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, సయ్యద్ గౌస్ పీర్, కదిరి ప్రసాద్ గౌడ్, రఫీఖ్ ఖాన్, మామిళ్ళ నరసింహులు, మామిళ్ళబాబు, పాలగిరి శివ, శ్యామలమ్మ హరిప్రసాద్, మైనుద్దీన్ పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయ సిబ్బందికి రాని జీతాలు

వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లె మండలంలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న గ్రామ సచివాలయ సిబ్బందికి జీతాలు రాలేదు, దీంతో గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది జీతాలు కోసం ఎదురు చూస్తున్నారు. వేంపల్లె పరిధిలో ఉన్న 8 గ్రామ సచివాలయాల్లో 70 మంది సిబ్బంది పని చేస్తున్నారు. వీరందరికీ మార్చి నెలకు సంబంధించిన జీతం మంజూరు కాలేదని గ్రామ సచివాలయ సిబ్బంది వాపోతున్నారు, వేంపల్లె పరిధిలో ఉన్న గ్రామ సచివాలయ సిబ్బందికి వేంపల్లె మేజర్ పంచాయతీ కార్యదర్శి హెడ్గా ఉన్నారు. గ్రామ సచివాలయంలో పని చేస్తున్న సిబ్బందికి పై స్థాయి అధికారి అయిన పంచాయతీ కార్యదర్శి జీతాలను ప్రతి నెల చెల్లించడం జరిగితే, అయితే వేంపల్లె పంచాయతీ కార్యదర్శి గా ఉన్న సుబ్బారెడ్డిని సస్పెండ్ చేయడంతో ఆయన స్థానంలో ఇఓగా ఏ అధికారి రాలేదు. దీంతో గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి జీతాలు చేసేందుకు వీలు లేకుండా పోయింది. సోమవారం ఎంపిడిఓను గ్రామ సచివాలయ సిబ్బంది కలిసి జీతాలు విషయంపై విన్నవిం చారు. జీతం రాక పోవడంతో సిబ్బందికి ఇబ్బందులు వస్తున్నాయాని కాబట్టి వెంటనే వేంపల్లె పంచాయతీకి కార్యదర్శిని నియమించి సకాలంలో గ్రామ సచివాలయం సిబ్బందికి జీతాలు వచ్చే విధంగా అధికారులు సహకరించాలని కోరారు.

# కనీస మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు



కడప – మేజర్ న్యూస్ జిల్లాలో పండించిన జొన్నలను కనీస మద్దతు ధరతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతము జొన్నలు కనీస మద్దత్తు ధర క్వింటాలుకి రూ.3,371 ఉందన్నారు. హైబ్రిడ్ రకము (హైటెక్ రకము) జొన్నలను ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దత్తు ధరకు కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించవచ్చని తెలిపారు. ఈనెల 1న రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఇచ్చిన సర్క్యులర్ ఆదేశాల ప్రకారం కడప జిల్లాలో పండించిన జొన్నలు అయిన హైబ్రిడ్ రకము అయిన (హైటెక్ రకము), జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు బద్వేల్, దువ్వూరు జమ్మలమడుగు మరియు ప్రొద్దటూరు మండలాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. జిల్లాలోని రైతు సోదరులు తాము పండించిన జొన్నలను ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్ధతు ధరకు విక్రయించ దలచిన వారిలో ఈ క్రాఫ్ ఈ కేవైసీతో పాటు తమ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న జొన్నలను మాత్రమే కొనుగోలు చేయబడును. హమాలీ ఖర్చు రవాణా ఖర్చు రైతులే ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం వారు ఈ ఖర్చు లను అదనంగా రైతులకు ఇవ్వబడును. గోనేసంచులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వారే సరఫరా చేస్తారు. కొనుగోలు చేసిన వెంటేనే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమచేయడం జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతు సోదరులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.



# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

కడప క్రైమ్ – మేజర్ న్యూస్ రోడ్డు భద్రత లో భాగంగా జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కడప నగరం లోని పాత బస్ స్టాండ్ లో కడప ట్రాఫిక్ సి.ఐ డి.కె జావెద్ ఆధ్వర్యంలో సోమవారం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణ తో ఆటో నడపాలన్నారు. అతి వేగం తో డ్రైవింగ్ చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలకు సంబంధించిన అన్ని రికార్డ్స్ తప్పకుండ వద్ద ఉంచుకోవాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని... డ్రైవర్ సీట్ ప్రక్కన ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మద్యం సేవించి ఆటో లను నడుపరాదని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ సి.ఐ జావెద్ హెచ్చరించారు.

# డాక్టర్ ఆయేషా సుల్తాన ఆధ్వర్యంలో ర్యాలీ

ఖాజీపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఖాజీపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.అయేషా సుల్తాన ఆధ్వర్యంలో సోమవారం రోజున ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ 1950 సంవత్సరంలో ప్రపంచఆరోగ్య సంస్థ ఏర్పడిందని 2025 సంవత్సరానికి ఆరోగ్యకరమైన ప్రారంభం–ఆశా జనక భవిష త్తులు అనే థిమ్తో ముందుకు వెళ్లాలని తల్లి నవ జాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించి మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య శ్రేయస్సు ప్రధాన్యత ఇవ్వాలని ఏడాది పొడవున ప్రచారాన్ని ప్రారంభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందరికి సమానమైన నాన్యమైన ఆరోగ్య సంరక్షణ




కు పాటు పడుతుందని ఆయుష్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమంలు ద్వారా గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. కార్యక్రమం ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాభూష ణం ఆశనోడల్ ఆఫీసర్ అరుణకుమారి స్టాఫ్నర్స్ సుప్రజ ఏ.ఎన్.ఏమ్ వెంకటసుబ్బమ్మ సునీత ఆశలు ఝాన్సీ చంద్రకళ రాజేశ్వరి పద్మావతి పాల్గొన్నారు

# ప్రొఫెసర్ చిన్న సురేష్ బాబుకు డాక్టరేట్




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విభాగాధిపతి సి చిన్న సురేష్ బాబు ప్రొఫెసర్ సి శశిధర్ మరియు ప్రొఫెసర్ సి రామచంద్రుడు మార్గదర్శకంలో స్టడీస్ ఆన్ ఫ్లెడ్జర్ స్కేర్ ఆఫ్ ఆర్సిసి మెంబర్ విత్ గ్లాస్ ఫైబర్ రోప్ స్క్వేర్ రీ ఎన్ఫోర్స్మెంట్ అనే అంశము మీద పరిశోధనా పత్రాలు సమర్పిం చినందుకుగాను జేఎన్టీయూ అనంతపురం యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగినదని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులుఅభినందనలు తెలియజేశారు.

# డ్వాక్రా మహిళలకు కుచ్చుటోపి

## ఇన్సూరెన్సు కడితే రూ. 2వేలకు రూ.50వేలు ఇస్తామని మోసం

పులివెందుల మేజర్ న్యూస్ పులివెం దుల పట్టణంలోని ఎర్రగుడిపల్లెలో సత్య ఫైనాన్స్ కంపెనీకి చెందిన కొంతమంది వ్యక్తులు ఎర్రగుడి పల్లెలో మహిళా స్వయం సహాయ బృందావుల మహిళలకు 2000 ఇన్సూరెన్స్ కడితే గంటలో 50,000 ఇస్తా మని చెప్పి సుమారు 18 మంది దగ్గర నుంచి 2000 అకౌంట్లో వేయాలని చెప్పారు. దీంతో కూలి పనులకు వెళ్లే మహిళలు అందరూ. ఎర్రిగుడిపల్లెలో కూలిపనులు చేసుకుంటూ కుటుం బాన్ని పోషించు అంటున్నారు మహిళ దగ్గరికి వెళ్లి మా కంపెనీ కర్నూలు నంద్యాల కడప తిరుపతి నెల్లూరు విజయవాడ విశాఖపట్నం తో పాటు తెలం గాణ వ్యాప్తంగా మహిళా స్వయం సహాయ బృందం సభ్యులకు రెండు వేల రూపాయలు మా అకౌంట్లో వేయాలి వేస్తే 50వేలు ఇస్తున్నామని అదే మాదిరిగా మీకు కూడా ఇస్తామని నమ్మబలి కారు. సుమారు 18 ఒక్కొక్కరు 2000 2000 చొప్పున సుమారు 12 మంది వారి అకౌంట్లోకి.. వేశారు ఏపీజీబీ బ్యాంక్ అధికారులకు డౌట్ రావడంతో. అకౌంట్లు వేసే మహిళలకు ఈ విషయాన్ని తెలియ జేశారు. దీంతో మిగిలిన స్వయం సహాయక మహిళలు డబ్బులు వేయకుండా నిలిపి వేశారు కొలినాలు చేసుకునే కుటుంబాలు పోషించుకుంటున్న మహిళలకు సత్య కంపెనీకి చెందిన కొంతమంది వ్యక్తులు ఇలా చేయడం ఏమిటంటే మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు


SATHYA FINANCE
హెడ్ ఆఫీస్ : కడప
బ్రాంచ్ ఆఫీస్:
కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, నెల్లూరు, గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం.
మహిళా స్వయం సహాయబృందం
మేము మా కంపెనీ తరపున మహిళా గ్రూపు కు లోను అందిస్తాము. మా కంపెనీ తెలంగాణా వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పుడు మీ ఊరిలో కూడా....
గ్రూపు లోను వివరాలు :
50,000/- రూపాయలు
1,00,000/- రూపాయలు
1900/- x 30 నెలలు
3800/- x 30 నెలలు
అవసరమైన పత్రాలు
1. ఆధార్ కార్డు. 2. ఫోటో గ్రాఫ్. 3. సెల్ నెం.
VISHNU 8179313055
PAVANKUMAR 7305293445

# సగినాల బిషప్ పట్టాభిషేకానికి తరలిరావాలి!

## కడప మేత్రాసన వికార్ జనరల్ మోన్సిగ్నోర్ తలారి బాలరాజు, కోశాధికారి ఫాదర్ సంబటూరు సురేష్

కడప మేజర్ న్యూస్ ఈనెల 9వ తేదీ బుధవారం వైభవంగా జరగనున్న సగినాల పాల్ ప్రకాష్ బిషప్ అభిషేక మహోత్సవానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విరివిగా తరలి రావాలని, కతోలిక మేత్రాసన వికర్ జనరల్ తలారి బాలరాజు, కోశాధికారి సంబటూరు సురేష్లు పిలుపునిచ్చారు. సోమవారం మరియాపురం బిషప్ హౌస్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప డయాసిస్ కు నూతన కాపరిగా విశ్వ శ్రీ సభ కాపరి పోపు ఫ్రాన్సిస్ ద్వారా సగినల పాల్ ప్రకాష్ ఎన్నుకో బడ్డా రని తెలిపారు. ఈ మహోత్సవం మరియాపురం, సెయింట్ జోసెఫ్ హై స్కూల్ కంబ్లిస్ ప్రాంగణంలోని అరులయ్య వేదికపై, జరుగుతుందని తెలిపారు.దీనికి ముఖ్య అతిథులుగా వాటి కన్ నుండి పోప్ దూత లియోఫోల్డ్ జిరెల్లి ముఖ్య అతిధిగా, ప్రధాన అభిషేక పీఠాధిపత్తులుగా , హైదరాబాద్ మేత్రాసనానికి చెందిన కార్డినల్ పూల అంతోని, సహాయ అభిషేక పీఠాధిపతులు గా బిషప్ డాక్టర్ గాలి బాలి, నెల్లూరు బిషప్ డాక్టర్ మోషేస్ డి ప్రకాశం లు పాల్గొంటు న్నారని తెలిపారు. అంతేకాకుండా ముఖ్య ప్రసంగికులుగా విజయ వాడ మేత్రాసనానికి చెందిన పీఠాధిపతులు డాక్టర్ జోసఫ్ రాజారావు, హాజరవుతారన్నారు. మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు నుండి దాదాపు 20 మంది బిషప్ పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ మహోత్సవం 9వ



తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు ఊరేగింపుగా బయలు దేరి 10 గంటలకు దివ్యబలిపూజ, నూతన పీఠాధిపతుల అభిషేకం ప్రతిష్ట ఉంటుందని చెప్పారు మధ్యాహ్నం 1 గంటకు ఆహ్వానితులకు, ప్రజలకు గొప్ప ప్రేమ విందు ఉంటుందని అన్నారు. పట్టాభి షేకాని వచ్చే వారి వాహనాలను బిల్టాప్ సమీపంలోని పుత్త ఎస్టేట్, ఈద్గా పార్కింగ్ చేయాలని కోరారు. సమావేశంలో తిరుపతి విచారణ గురువు ఫాదర్ ఆనంద్, ఎర్రగుంట్ల విచారణ గురువు ఫాదర్ ఇట్టా మోజెస్ పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ




పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలంలోని నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం నాడు డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవము రాలీ నిర్వహించారు 1950 సంవత్సరములో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏర్పడిందని 2025 సంవత్సరానికి “”ఆరోగ్య కరమైన ప్రారంభం – ఆశా జనక భవిష్యత్తులో” అనే థీమ్ తో ముందుకు వెళ్లాలని తల్లి మరియు నవ జాత శిశువుల ఆరోగ్యం పైదృష్టి సారించి మరియు మహిళల దీర్ఘ కాలిక ఆరోగ్య శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఏడాది పొడవున ప్రచారాన్ని ప్రారంభిస్తుం దని తెలిపారు ప్రభుత్వం అందరికి సమానమైన నాణ్యమైనఆరోగ్య సంరక్షణకు పాటు పడుతుందని భారత దేశం ఆరోగ్య రంగంలో ఆయుష్మాన్ భారత్ జాతీయ ఆరోగ్య మిషన్ వంటి కార్యక్రమం లు ద్వారా గణనీయ మైన పురోగతి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమం ఎమ్‌పిహెచ్‌ఇఓ రామ ప్రతాప్, పి హెచ్ ఎన్ మార్గరేట్, స్టాఫ్ నర్స్ సౌజన్య, ఫార్మా సిస్ట్ నీరజ, ఏ.ఎన్‌ఎంలు అంజన, జయ కుమారి, ఎల్‌టీ రేష్మా సి హెచ్ ఓ తౌఫిక్ అలీ, ఫారుక్ ఆశాలు హరిత, మేరమ్మ, అటెండర్ మహేశ్వరీ, ఎల్ డి కంప్యూటర్ వెంకటేశ్వరి దేవి పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలకు చిరునామా కాంగ్రెస్ నేత అమర్ నాథ్ రెడ్డి

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేసేది అమర్ నాథ రెడ్డి అని భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వేంపల్లి లో ఆయన మాట్లాడుతూ ఒక జాతీయ వాద సిద్ధాంతం తో పని చేస్తున్న నన్ను చిల్లర రాజకీయాలు చేస్తున్నానని అంటావా అమర్ నాథ్ రెడ్డి. చూడు ఇక నీ చిట్టా విప్పుతా అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు పెద్దలు తులసిరెడ్డి ని అడ్డం పెట్టుకుని అనేక చిల్లర రాజకీయాలకు తెర తీసింది అమర్నాథ్ రెడ్డి అని అన్నారు. ఆయన మెప్పు పొందెందుకు అనేక మందిని పార్టీ కి దూరం చేసిన ఘనత అమర్నాథ్ రెడ్డి కి దక్కుతాదని చెప్పారు. వేంపల్లి సతీష్ రెడ్డి ద్వారా బద్వేల్ వీరారెడ్డి దగ్గర చేరి ఆయన దగ్గర చిల్లర రాజకీయాలు చేయడంతో నిన్ను ప్రక్కన పెట్టిన విషయం వాస్తవం కదా అని అన్నారు. అదే సతీష్ రెడ్డి ని బహిరంగంగా విమర్శించినది నువ్వు కదా అని అన్నారు. ఇక చివరికి చేసేది ఏమీ లేక కందుల శివానంద రెడ్డి ఐటిఐ లో పనిచేస్తూ వారికి నమ్మిన బంటు అని చెప్పి వారి కాంప్లెక్స్ లో ఉన్నవారి దగ్గర చిల్లర రాజకీయాలు చేసి డబ్బులు గుంజింది వాస్తవం కాదా అని అన్నారు. వేంపల్లి బజారులో కాని, అడ్డరోడ్డు లో కాని, బస్టాండ్ లో కాని మనం ఇద్దరం నిలబడతాం ఎవరు చిల్లర రాజకీయాలు చేస్తున్నది చెప్తారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అక్రిడియేషన్ పొంది రాజకీయ పార్టీ లో ఎలా పనిచేస్తావ్ అమర్ నాథ్ రెడ్డి, ఇదే విషయం పై జిల్లా కలెక్టర్ ను కలసి నువ్వు పాల్గొన్న కార్యక్రమాల వివరాలు చెబుతా, తర్వాత కందుల ఐటిఐ ఇన్విజిలెటెర్ గా పనిచేస్తూ విద్యార్థులను పాస్ చేయిస్తానని చెప్పి డబ్బులు గుంజిన సంగతి వాస్తవం కాదా త్రిపాత్రాబినయం చేస్తూ మూడు రకాల చిల్లర పనులు నువ్వు చేస్తున్నా నీ తండి చనిపోయినప్పుడు పాడే మోసాడు చూడు తులసి రెడ్డి అది ఆయన గొప్పదనం సిగ్గుండాలి ఇన్ని సంవత్సరాలు నుండి ఎంతమంది దగ్గర చిల్లర పనులు చేసావో ఒక సారి ఆత్మవిమర్శ చేసుకో అని అన్నారు.ఈ కార్యక్రమం లో భాజపా మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

## వేంపల్లె సీఐ నరసింహులు

వేంపల్లె,మేజర్ న్యూస్:వేంపల్లె మండలంలోని ఆయా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొంటామని సిఐ టి.నరసింహులు పేర్కొన్నారు. బదిలీల్లో పులివెందుల సిఐగా పని చేస్తున్న టి. నరసింహులు వేంపల్లె కు బదిలీపై వచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం వేంపల్లె సిఐగా టి. నరసింహులు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. మట్కా, జూదం లాంటి జోలికి వెళ్ళితే జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు. ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకోని రావాలని కోరారు. గ్రామాల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలా పాలపై కూడ సమాచారం ఇవ్వాలని కోరారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించి ప్రజల కు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ప్రజ లు, ప్రజా ప్రతి నిధులు సహకారంతో మండలం లో శాంతి భద్రతలను కాపాడుతానని తెలిపారు. సిఐగా స్వీకరించిన నరసింహులకు పోలీ సులు స్వాగతం పలికి పుష్పగుజం అందజేశారు.




# ఉచిత పాలిసెట్ అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

## కళాశాల ప్రిన్సిపల్ తాతాజీ



సింహాద్రిపురం మేజర్ న్యూస్ ప్రభుత్వ పాలిటెక్నికల్ సింహాద్రి పురం 1/04/2025 తేదీ నుంచి ప్రారంభించిన పాలిటెక్నికల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ సంబంధించి ఉచిత కోచింగ్ శిక్షణ ప్రారంభిం చడం అయినది ఆసక్తి కలిగిన విద్యార్థులు, హాజరవుతున్నారు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ లో ప్రభుత్వ లెక్చరర్ తో కోచింగ్ ఇస్తూ అవసరమైన లెసన్స్ 2025 సంవత్సరంలో మెటీరియల్స్ ను ఉచితంగా విద్యార్థులకు అంద జేయడం జరిగింది ఈ అవకాశాన్ని పురస్కరించుకొని ఇకపై జాయిన్ అయ్యే విద్యార్థులకు ఈ పాలీసెట్ కోచింగ్ మెటీరియల్ ను ఉచితంగా ఇవ్వబడును ఆసక్తి కలిగిన వారు ఆలస్యం చేయకుండా ఈ ఉచిత శిక్షణను పొందవలసిందిగా తెలియజేయు చున్నాము




# పులివెందుల నూతన అర్బన్ సిఐని కలిసిన టిడిపి శ్రేణులు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల అర్బన్ సీఐగా చాంద్ బాషా సోమవారం బాధ్యతలు చేపట్టారు .ఈ కార్యక్రమాల్లో భాగంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ చాంద్ భాషాను రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి టిడిపి నాయకులు గంగాధర్ రెడ్డి షేక్ సమ్మద్ కలిసి దుశాల్వాతో సత్కరించి పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ చాంద్ బాషా మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రజల సహకారం ,ప్రజా ప్రతినిధుల సహకారంతో ఎటు వంటి అవాంఛనీయ కార్యక్రమాలు తలెత్తకుండా ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతారని వారితో పలు విషయాలను ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆరోగ్య సూత్రాలు పాటించండి : డాక్టర్ గణేష్

యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సోమవారం డాక్టర్ గణేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చిలమకూరు గ్రామంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు అనే థీమ్‌తో ముందుకు వెళ్లాలని 2025వ సంవత్సరం అందరూ ఆరోగ్య సూత్రాలు పాటించి ఆరోగ్యకరంగా ఉండాలని తెలిపారు. తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించి, మహిళల దీర్ఘకాలిక ఆరోగ్య శ్రేయస్సు కు ప్రాధాన్యత ఇవ్వాలని ఏడాది పొడవునా ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డెడికేటర్ నాగమణి రెడ్డి మాట్లాడుతూ సరియైన వయసులో వివాహం – సంతోషానికి నిలయం, పౌష్టిక ఆహారం–తల్లి బిడ్డ ఆరోగ్యానికి సోపానం, ఆస్పత్రి ప్రసవాలు తల్లి బిడ్డకు ఆరోగ్యం ఆనందం అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సచివాలయ ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందుల ఆర్బన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన చాంద్ భాషా

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల అర్బన్ సీఐ చాంద్ బాషా సోమవారం బాధ్యత చేపట్టారు గతంలో పులివెందులలో విధులు నిర్వహిస్తున్న సిఐ నరసింహులు బదిలీ పైన వేంపల్లి సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ చాంద్ భాషా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పులివెందులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడతానని పేర్కొన్నారు.




# విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం ఏర్పాటు

పులివెందుల మేజర్ న్యూస్ ఒకపక్క వేసవికాలం పూర్తిగా రాకమునుపే భానుడి ప్రతాపంతో ప్రజలు అల్లాడిపోతున్నారని, ఎంతో మంది ప్రజలు వడదెబ్బ తగిలి ఇబ్బందులు పడుతున్న సమయంలో .. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సేవా సంస్థ వారు తాగేం దుకు మంచినీటితో పాటు మజ్జిగ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇలా మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేసి వికలాంగులకు, పేద ప్రజలకు వృద్ధులకు అందించడం వారి సేవలో భాగమైందని, నేడు కూడా పులివెందుల అంబకపల్లి రోడ్డు లోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ విద్యుత్ జిల్లా ఉద్యోగులు సేవ గుణాన్ని చాటుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వీరికి భగవంతుడు మంచి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రజలు అభినందిస్తు న్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారి గురుమోహన్‌రెడ్డి విజయ లక్ష్మి, బేగం, జగన్మోహన్ రెడ్డి, అశోక్ బాబు, దామోదర్, సుధాకర్ రెడ్డి పలువురు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు



# వివేకానంద రెడ్డి కాలనీలో ట్యాంకర్లతో నీటి సరఫరా





వేంపల్లె,మేజర్ న్యూస్: వేంపల్లెలోని వివేకానంద రెడ్డి కాలనీలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేశారు. సోమవారం వివేకానంద రెడ్డి కాలనీకి చెందిన మహిళలు నీటిని సరఫరా చేయాలని రోడ్డు ఎక్కి నిరసన తెలపడంతో ఈ విషయాన్ని వైసీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కమతం రాజా, వార్డు మెంబరు గణేష్ కలిసి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దృష్టికి తెచ్చారు. దీంతో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆదేశాలు మేరకు వివేకానంద రెడ్డి కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నీటి ట్యాంకర్లను పంపి నీటిని సరఫరా చేశారు. కాలనీవాసులకు నీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు త్రాగు నీటి బోరును వేయడం జరుగుతుందని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు చర్యలు తీసుకొంటామని చెప్పారు. కాలనీలో పైతట్టు ప్రాంతాలకు కూడ నీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకొంటామని చెప్పారు. నీటి విభాగంలో పని చేసే సిబ్బంది ఆయా ప్రాంతాలను పరిశీలిస్తు త్రాగునీటిపై ప్రజల నుండి వారి అభిప్రాయాలను కూడ తెలుసు కోవాలని సూచించారు. త్రాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం చేయరాదని కోరారు.

# డప్పుతో తహసీల్దార్ కార్యాలయంలో నిరసన




చక్రాయపేట మేజర్ న్యూస్ : మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత రైతుల వినూతున నిరసన వ్యక్తం చేశారు.తహసీల్దార్ కార్యాలయం వద్ద డప్పు వాయిస్తూ నిరసన తెలిపారు.సురభి గ్రామంలోని సర్వేనంబర్ 239 లో 4.05 ఎకరాల దళితుల భూమిని సురభి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఉరిమిండి సుబ్బయ్య వాళ్ళ అమ్మ పక్కిరమ్మ పేరుతో ఆక్రమించి ఆన్లైన్ లో భూమిని ఎక్కించుకున్నాడని బాధిత రైతులు ఆర్ ఐ కి పిర్యాదు చేశారు. 1989 లో ఏక్ సాల్ పర్మిషన్ కింద బాధిత దళితులకు భూమిని ప్రభుత్వం కేటాయించింది. తమ భూమిని తమకు అప్పగించాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద డప్పు కొట్టి బాధిత రైతులు నిరసన వ్యక్తం చేశారు.అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకోవడం లేదంటూ బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# చిత్రకళా ఉత్సవంలో వై.వీ.యూ విద్యార్థుల ప్రతిభ

## రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు





పెండ్లిమర్రి మేజర్ న్యూస్ రాజమండ్రిలో జరిగిన అమరావతి చిత్రకళా ఉత్సవంలో యోగి వేమన విశ్వవిద్యాలయం, లలిత కళా విభాగం విద్యార్థుల చిత్రాలు వీక్షకుల ప్రశంస లు అందుకున్నాయి. వైవియు విద్యార్థుల పెయింటింగ్స్ ను సందర్శకులు మెచ్చుకొని కొనుగోలు చేశారు. ప్రతిభ చూపిన వై.వీ.యూ బిఎఫ్ఏ. విద్యార్థి ముత్యం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టూరిజం సాంస్కృతిక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ శాలువా కప్పి అభినందించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు విద్యార్థులు దాదాపు రెండు వందల చిత్రాలను ప్రదర్శించారు. లలిత కళా విభాగం అధిపతి డాక్టర్ కోట మృత్యుంజయరావు, అధ్యాపకులు సి.హెచ్. వెంకటేశ్, బి ఈరప్ప ప్రదర్శనలో మార్గదర్శకం వహించారు. 5వ తారీఖున విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, డ్రీం ఆర్ట్ గ్యాలరీ సంయుక్తంగా "పర్యావరణ పరిరక్షణ" పై నిర్వహించిన పెయింటింగ్ వర్క్ షాప్‌లో విద్యార్థులు దండు మేను ముత్యం, ఆర్.పునీత్ పాల్గొని ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విద్యార్థులను మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి. పద్మ, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘు నాధ రెడ్డి, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు



కడప-మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సోమవారం కడప విమానాశ్రయం చేరుకోగా ఆ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు బాలిశెట్టి హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి పుష్ప గుచ్చాలు అందిం చి, ఘన స్వాగతం పలికారు. కొంతమంది ఆలం ఖాన్ పల్లె లక్ష్మి రెడ్డి తమ స్థలాలను కబ్జా చేశారని, ప్లే కార్డులతొ నిరసన తెలుపుతూ తమకు న్యాయం చేయాలని వినతి అందించి ఆయనను కోరారు. అనంతరం ఆయన విమానాశ్రయం నుండి పుత్తా ఎస్టేట్కు తరలి వెళ్లారు.

# వ్యవసాయ అభివృధి ప్రణాళికపై అధికారులతో సమావేశము

## వ్యవసాయ శాఖ ఏడి.. నాగరాజు



బద్వేల్ మేజర్ న్యూస్ ,బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో సోమవారం బద్వేల్ నియోజక వర్గ వ్యవసాయ అభివృధి ప్రణాళిక పై అధికారులతో వ్యవసాయ సహాయ సంచాలకులు నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బద్వేల్, గోపవరం, అట్లూరు, పోరుమామిళ్ళ, బి. కోడూరు, కాశీనాయన, కలసపాడు మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు బద్వేల్ పోరుమామిళ్ళ హాజరు కావడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షపాతము, వివిధ పంటల సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత, ఎరువుల వినియోగం, ఉత్పాదక సమస్యలు, దిగుబడి నాణ్యత పెంచడం కోసం వ్యవసాయ అభివృద్ధి ప్రణాళిక పై గురించి చర్చించడం జరిగింది అనంతరం రైతు సేవా కేంద్రం గ్రామ పంచాయతీల వారిగా సమస్యలు, ప్రతిపాదనలు సిద్ధం చేయడం ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం మన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల సమన్వయం, యాంత్రీకరణ, సాగునీటి లభ్యత వంటి అంశాలపై కూలంకషంగా చర్చించి తగు ప్రణాళిక రూపొందించాలని సూచించడం జరిగింది.ఖరీఫ్,25 ప్రణాళిక పై కూడా చర్చించి భవిష్యత్ అవసరాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ పోరుమామిళ్ళ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎం మురళీ ధర్ రెడ్డి , శీ మండలాల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# సీఎస్ఐ క్యాంబెల్ హాస్పిటల్ నూతన సూపర్డెంట్ డాక్టర్

## కె.పి. రవీంద్ర నియామకం ...పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాము



జమ్మలమడుగు మేజర్ న్యూస్:పట్టణంలోని 100 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన సీఎస్ఐ కాంబెల్ హాస్పిటల్ నూతన మెడికల్ సూపర్డెంట్‌గా డాక్టర్ కేపీ రవీంద్ర ఈరోజు ప్రమాణ స్వీకారం చేశారు. వివరాల్లోకి వెళితేరాయలసీమ డయాసిస్ బిషప్ రెవ. ఐజక్ వర ప్రసాద్ ఆదేశాల మేరకు జమ్మలమడుగు పట్టణంలోని క్యాంబెల్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్‌గా డాక్టర్ కె పి రవీంద్రను రాయలసీమ డయాసిస్ వైస్ ప్రెసిడెంట్ రెవ. సాల్మన్ బాబు నియామకం చేశారు.ఈ సందర్భంగా స్థానిక క్యాంబెల్ హాస్పిటల్ నందు పలువురు బిషప్ కమిటీ సభ్యులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి సూపర్డెంట్‌గా రవీంద్ర నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి సూపర్డెంట్ కేపీ రవీంద్రను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలోని మరియు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం నూతన మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ కే పి రవీంద్రను పలువురు పెద్దలు ప్రముఖులు రాజకీయ నాయకులు కలిసి అభినందించారు.